నేడు విద్యుత్‌ ఉండని ప్రాంతాలు

బోడుప్పల్‌: విద్యుత్‌ మరమ్మతుల కారణంగా బొల్లిగూడ ఫీడర్‌ పరిధిలో సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్‌ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ వేణుగోపాల్‌ ఓ ప్రకటనలో తెలిపారు. బొల్లిగూడెం, అంజయ్య ఎన్‌క్లేవ్‌, అమ్మసాని వెంకట్‌రెడ్డి కాలనీ, ఎస్‌బీఆర్‌కాలనీ, టెలిఫోన్‌ కాలనీ, రాజలింగం కాలనీ ఫేస్‌ 1,2, సూరజ్‌నగర్‌, మహాలక్ష్మినగర్‌, బాలాజీనగర్‌, లక్ష్మారెడ్డి కాలనీల్లో విద్యుత్‌ సరఫరా ఉండదన్నారు.

బీజేపీ అర్బన్‌ జిల్లా కౌన్సిల్‌ మెంబర్‌గా రవీంద్రసాగర్‌



మల్లాపూర్‌: బీజేపీ పార్టీ మేడ్చల్‌ అర్బన్‌ జిల్లా కౌన్సిల్‌ మెంబర్‌గా మల్లాపూర్‌ మల్లికార్జుననగర్‌ కాలనీకి చెందిన సంగిశెట్టి రవీంద్రసాగర్‌ నియమితులయ్యారు. ఆయన మాట్లాడుతూ.. మేడ్చల్‌ అర్బన్‌ జిల్లా పరిధిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో అర్బన్‌ జిల్లా కౌన్సిల్‌ మెంబర్‌గా నియమించినందుకు పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్తమ మున్సిపల్‌ కమిషనర్‌గా త్రిలేశ్వర్‌రావు



మేడిపల్లి: గణతంత్ర వేడుకల సందర్భంగా మున్సిపల్‌ కమిషనర్‌ విభాగంలో పీర్జాదిగూడ నగర పాలక సంస్థ కమిషనర్‌ త్రిలేశ్వర్‌రావు ఉత్తమ కమిషనర్‌గా ఎంపికయ్యారు. జిల్లా కలెక్టర్‌ గౌతమ్‌, అదనపు కలెక్టర్‌ రాధికాగుప్తా ఆయనకు అవార్డును అందజేసి సత్కరించారు. తనకు అవార్డు రావడంపై సహకరించిన అధికారులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

మున్సిపల్‌ అధికారులకు ఉత్తమ పురస్కారం

బోడుప్పల్‌: గణతంత్ర దినోత్సవం సందర్భంగా బోడుప్పల్‌ మున్సిపల్‌ రెవెన్యూ అధికారి విజయేందర్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ నారాయణరెడ్డికి ఆదివారం మేడ్చల్‌ జిల్లా కలెక్టర్‌ గౌతమ్‌ ఉత్తమ సేవా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉత్తమ సేవా పత్రాలు కలెక్టర్‌ చేతుల మీదుగా అందుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. దీంతో బాధ్యత మరింత పెరిగిందన్నారు.

నేటి నుంచి ఓపెన్‌ స్కూల్‌కు దరఖాస్తులు

ఉప్పల్‌: చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్‌ స్కూల్‌ మరో అవకాశాన్ని కల్పిస్తుందని కో– ఆర్డినేటర్‌ శ్రీనివాస్‌ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఆసక్తి గల వారు నేటి నుంచి 29 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని మరిన్ని వివరాలకు 9550799240.

హోటల్‌లో మంటలు.. తప్పిన ప్రమాదం

ఉప్పల్‌: ఉప్పల్‌ పిస్తాహౌజ్‌ హోటల్‌లో ఆదివారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. అప్రమత్తమైన సిబ్బంది మంటలను సకాలంలో అదుపులోకి తీసుకురావడంతో పెను ప్రమాదం తప్పింది. కేవలం కిచెన్‌లో జరిగిన చిన్న ప్రమాదమేనని హోటల్‌ నిర్వాహకులు ప్రకటించారు.

అలరించిన నృత్య ప్రదర్శన



ఉప్పల్‌: ఉప్పల్‌ మినీ శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నాట్యం డాన్స్‌ అకాడమీ ఆధ్వర్యంలో విజయలక్ష్మి శిష్య బృందంచే నిర్వహించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

బంజార సేవా సంఘం జిల్లా అధ్యక్షుడిగా శ్రీను నాయక్‌

కుషాయిగూడ: ఆల్‌ ఇండియా బంజార సేవా సంఘం మేడ్చల్‌, మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిగా ధీరావత్‌ శ్రీనునాయక్‌ నియమితులయ్యారు. ఈ మేరకు సేవాసంఘం అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్‌ ఉత్తర్వులు జారీ చేసి నియామకపత్రాన్ని అందజేశారు. శ్రీను నాయక్‌ మాట్లాడుతూ.. బంజారాలను ఏకం చేసి హక్కులు సాధించుకునేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన రాములునాయక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పోచారం: అన్నోజిగూడ, నారపల్లి, ఇస్మాయిల్‌ఖాన్‌గూడలో దాదాపు రూ. 1.65 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు చైర్మన్‌ బోయపల్లి కొండల్‌రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. వైస్‌ చైర్మన్‌ రెడ్యానాయక్‌, కౌన్సిలర్లు సుధాలక్ష్మి, చింతల రాజశేఖర్‌, రవీందర్‌, నాయకులు బాల్‌రెడ్డి, కాశయ్య, కేఎం రెడ్డి, గొంగ్ల బాలేశ్‌ పాల్గొన్నారు.



ఉప్పల్‌ రాక్‌వుడ్‌ పాఠశాలలో..



అల్వాల్‌ గీత హైస్కూల్‌లో..



సెయింట్‌ జాన్స్‌ హైస్కూల్‌ విద్యార్థుల ప్రదర్శన



ఆర్‌కేనగర్‌లో భారీ తిరంగా ర్యాలీ

మువ్వన్నెల రెపరెపలు

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఉప్పల్‌, మల్కాజిగిరి జోన్‌ పరిధిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం వాడవాడల మువ్వెన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో నాయకులు, అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రాచరిక పాలన అంతమై, రాజ్యాంగం అమలులోకి రావడంతో భారతదేశం గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించింది. – ఉప్పల్‌, మల్కాజిగిరి జోన్‌ బృందం



మల్కాజిగిరి సర్కిల్‌ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి



రామంతాపూర్‌ ప్రభుత్వ మెడికల్‌ కళాశాలలో..



మౌలాలి చౌరస్తాలో ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి



కాప్రా సర్కిల్‌ జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



ఉప్పల్‌ వార్డు కార్యాలయంలో కార్పొరేటర్‌ రజితాపరమేశ్వర్‌రెడ్డి



శివపురి కాలనీలో కార్పొరేటర్‌ శ్రవణ్‌



సీఫెల్‌ కాలనీలో కార్పొరేటర్‌ ప్రేమ్‌కుమార్‌



మల్లాపూర్‌లో కార్పొరేటర్‌ దేవేందర్‌రెడ్డి



నాచారంలో కార్పొరేటర్‌ శాంతిసాయిజెన్‌శేఖర్‌



శ్రామికనగర్‌లో కార్పొరేటర్‌ సునీత



ఇందిరానగర్‌లో కార్పొరేటర్‌ శ్రీవాణి



హబ్సిగూడ, వెంకట్‌రెడ్డినగర్‌లో కార్పొరేటర్‌ చేతనాహరీష్‌



చిలుకానగర్‌ చౌరస్తాలో కార్పొరేటర్‌ గీతాప్రవీణ్‌ముదిరాజ్‌



బోడుప్పల్‌లో మేయర్‌, కమిషనర్‌



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో విద్యాజ్యోతి విద్యార్థులు



జెండా ఆవిష్కరణలో బీజేపీ నాయకులు నర్సింగ్‌రావు



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్‌ నేత సురేష్‌యాదవ్‌



అల్వాల్‌లో ఎస్సై సురేష్‌ తదితరులు



జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు

చర్లపల్లి జైలు సూపరింటెండెంట్‌కు నగదు ప్రోత్సాహకం

లక్డీకాపూల్‌: తెలంగాణ జైళ్లశాఖలో ఉత్తమ సేవలు అందిస్తున్న చర్లపల్లి జైలు సూపరింటెండెంట్‌ రామచంద్రంకు రూ.15 వేలు నగదు ప్రోత్సాహకాన్ని అందుకున్నారు. ఆదివారం చంచల్‌గూడ సికా పరేడ్‌ గ్రౌండ్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో తెలంగాణ జైళ్లశాఖ డీజీ సౌమ్య మిశ్రా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు పురస్కారాలు, నగదు అవార్డులు ప్రదానం చేశారు. 2023 రిపబ్లిక్‌ డే వేడుకల్లో కూడా రామచంద్రం రాష్ట్రపతి సేవా పతకాన్ని అందుకున్నారు. ఐజీలు వై. రాజేష్‌, ఎన్‌. మురళీబాబు, డీఐజీలు శ్రీనివాస్‌, సంపత్‌ పాల్గొన్నారు.



నగదు ప్రోత్సాహకాన్ని అందజేస్తున్న జైళ్లశాఖ డీజీ సౌమ్య

కమాండ్‌ కంట్రోల్‌ కేంద్రంతో సమస్యల పరిష్కారం



ప్రారంభోత్సవంలో మేయర్‌ అమర్‌సింగ్‌, డిప్యూటీ మేయర్‌ శివకుమార్‌గౌడ్‌ తదితరులు

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్‌ కార్పొరేషన్‌లో 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన వేడుకల్లో స్వీపింగ్‌ మిషన్‌, సిటిజన్‌ కమాండ్‌ కంట్రోల్‌ రూం, రక్తదాన శిబిరం తదితర కార్యక్రమాలను మేయర్‌ అమర్‌సింగ్‌, డిప్యూటీ మేయర్‌ కుర్ర శివకుమార్‌గౌడ్‌, కార్పొరేటర్లతో కలిసి ప్రారంభించారు. అనంతరం మేయర్‌ మాట్లాడుతూ.. నగర పరిపాలను సమర్థవంతం, పారదర్శకంగా నిర్వహించుకునేందుకు ప్రత్యేక కమాండ్‌ కంట్రోల్‌ కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. మున్సిపల్‌ కమిషనర్‌ త్రిలేశ్వరరావు, డీఈ సాయినాథ్‌గౌడ్‌, మేనేజర్‌ కిషోర్‌, రెవెన్యూ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, కో–ఆప్షన్‌ సభ్యులు మున్సిపల్‌ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

న్యాయ గ్రంథం.. మన భారత రాజ్యాంగం

సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: భారతీయులు అందరూ సమానులేనని నిర్దేశించి చెప్పిన న్యాయ గ్రంథం మన భారత రాజ్యాంగమని అని ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దాశరథి థియేటర్స్‌ ద్వితీయ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుద్దాల అశోక్‌తేజ మాట్లాడుతూ... రాజ్యాంగం అందరికీ అర్థమయ్యేలా పాటగా రాయనున్నట్లు చెప్పారు. రెండేళ్లుగా దాశరథి ఫిలిం సొసైటీ షార్ట్‌ ఫిలిమ్స్‌ను ప్రదర్శిస్తూ గొప్ప సామాజిక సేవా చేస్తోందని ప్రశంసించారు. ఒక పాఠశాల, రెండు కళాశాలలు స్థాపించి పేద విద్యార్థులకు బంగారు బాట చూపెట్టిన పాలెం సుబ్బయ్య బయోపిక్‌కు తాను ఉచితంగా పాట రాస్తానని హామీ ఇచ్చారు.

సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్‌ఫెయిర్‌ దోహదం

కీసర: విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్‌ ఫెయిర్‌ దోహదపడుతుందని దమ్మాయిగూడ మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ ప్రణీతాగౌడ్‌ అన్నారు. మున్సిపల్‌ పరిధిలోని ఎస్‌.ఆర్‌.డీజీ స్కూల్‌లో నిర్వహించిన అకడమిక్‌ సైన్స్‌ ఫెయిర్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను పరిశీలించారు. అనంతరం ఉత్తమ నమూనాలు తయారు చేసిన విద్యార్థులకు పాఠశాల డీజీఎం కాకనల రాధికారెడ్డి, ప్రిన్సిపాల్‌ గొట్టాజి పద్మజశంకర్‌ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మోర మౌనిక నరహరిరెడ్డి, శ్రీహరిగౌడ్‌, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ‘రన్‌ ఫర్‌ యూనిటీ’

పోచారం: ఇన్ఫోసిస్‌ పోచారం క్యాంపస్‌ సమీపంలోని ఏఎస్‌బీఎల్‌ స్ప్రింగ్స్‌ ఆధ్వర్యంలో ‘రన్‌ ఫర్‌ యూనిటీ’ ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 5కే, 10కే రన్‌ను నిర్వహించగా ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏఎస్‌బీఎల్‌ స్ప్రింగ్స్‌ నుంచి ప్రారంభమైన రన్‌ సంస్కృతి టౌన్‌షిప్‌ మీదుగా స్ప్రింగ్స్‌ వద్దే ముగిసింది. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ మెడల్స్‌ అందజేశారు.



మార్చి 1వ తేదీలోగా అంబర్‌పేట ఎస్టీపీ పూర్తి

సాక్షి,సిటీబ్యూరో: అంబర్‌పేట్‌ ఎస్టీపీ నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన మార్చి 1వ తేదీలోగా పూర్తి చేయాలని జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం ఈడీ మాయంక్‌ మిట్టల్‌తో కలిసి ఎస్టీపీని సందర్శించారు. ఎస్టీపీ నిర్మాణ స్థితిగతులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సివిల్‌ పనులు పూర్తయినట్లు అధికారులు తెలిపారు. ఎలక్ట్రో మెకానికల్‌ పనులు జరుగుతున్నాయని తెలిపారు. రెండు బేసిన్ల డ్రై రన్‌ కూడా పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఎస్టీపీకి విద్యుత్‌ సరఫరాకు సంబంధించిన విద్యుత్‌ స్తంభాల నిర్మాణం 15 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే అంతర్గత రహదారులు, పెయింటింగ్‌ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎస్టీపీ ప్రాంగణంలో సుందరీకరణ, గార్డెనింగ్‌ పనులు వెంటనే చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఎస్టీపీ డివిజన్‌ 1 జీఎం, అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ముషీరాబాద్‌: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని బీఆర్‌ఎస్‌ నాయకుడు ముఠా జైసింహ అన్నారు. ఆదివారం ముషీరాబాద్‌ డివిజన్‌లోని ఇండోర్‌ స్టేడియంలో రోటరీ క్లబ్‌, మా ఈఎన్‌టీ ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. బీఆర్‌ఎస్‌ సీనియర్‌ నాయకుడు దీన్‌దయాల్‌రెడ్డి సహకారంతో జరిగిన కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి, శివముదిరాజ్‌, శ్రీధర్‌గౌడ్‌, బల్లా ప్రశాంత్‌, బల్వంత్‌, మేరీ, జావిద్‌ఖాన్‌ తదితరులు పాల్గొన్నారు.

రిసార్ట్‌పై కేసు

ఘట్‌కేసర్‌: కాంటినెంటల్‌ రిసార్ట్‌పై ఆదివారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్‌ పరశురాం తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్‌ మున్సిపాలిటీ అంకుసాపూర్‌లోని కాంటినెంటల్‌ రిసార్ట్‌లో శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు డీజే సౌండ్‌తో హల్దీ వేడుకలు నిర్వహించారు. దీంతో స్థానికులు పీఎస్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అనుమతి లేకుండా ఈవెంట్‌ నిర్వహించిన నిర్వాహకుడు, రిసార్ట్‌ మేనేజర్‌పై కేసు నమోదు చేసి డీజేను స్వాధీనం చేసుకున్నారు. స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.